తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice

వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

19-04-2026

ఆదివారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 80

PUBLISHED FROM HYDERABAD

పేజీలు-8 వెల:రూ.4 /–


## ఫ్యాన్ల తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం

- కాయిల్స్ హిట్ చేస్తుండగా చెలరేగిన మంటలు
- భయాందోళనలో కార్మికులు

**అమీన్ పూర్ ఏప్రిల్ 18 సిరి న్యూస్**

సుల్తాన్పూర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని యాష్ ఫ్యాన్ల తయారీ కేంద్రంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. రోజులా గానే కాయిల్స్ హిట్ చేస్తుండగా ప్రమాదం సంభవించిందని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే ఫ్యాక్టరీలోని ఫైర్ అలారం మోగడంతో కార్మికులు తక్షణమే బయటకు పరుగులు పెట్టారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా సమాచారం అందు కున్న వెంటనే ఫైర్ ఇంజన్ ఘటన స్థలానికి చేరుకొని గంట సేపు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి.



6

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ప్రతిపాదన

- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ
- హైదరాబాద్‌ను జాతీయ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే వ్యూహం
- ఈవీ, హైడ్రోజన్, రోబోటిక్స్ రంగాల్లో భారీ ప్రణాళికలు

2

**ఢిల్లీ, ఏప్రిల్ 18:**

తెలంగాణను దేశ పారిశ్రామిక రంగంలో అగ్రస్థానానికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిను ఢిల్లీలో కలిసి బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కూడా పాల్గొన్నారు. తెలంగాణరైజింగ్ విజన్‌లో భాగంగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను సీఎం కేంద్రానికి సమర్పించారు.



## రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

క్రాస్ బ్రీడ్ బంధం" వ్యాఖ్యలు

బీజేపీతో సంబంధాలపై ఆరోపణలు

ఢిల్లీ ఘటనను ప్రస్తావించిన మాజీ మంత్రి

కాంగ్రెస్ నాయకత్వంపై ప్రశ్నలు

2






## సుత్తితో కొట్టా.. కత్తితో గొంతు కోసా..

- శవం ఇక్కడుంది.. వచ్చి చుడండి.. నేనూ ఇక్కడే ఉంటా
- హత్య చేసి కూల్గా పోలీసులకే ఫోన్ చేసి చెప్పిన మహిళ

**హైదరాబాద్, సిరి న్యూస్ ప్రత్యేక ప్రతినిధి:**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రము ఆగ్రాలోని హోటల్లో నిన్న జరిగిన సంఘటన అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఓ వివాహిత తనతో వచ్చిన ఒక వ్యక్తిని హోటల్ రూంలోనే సుత్తెతో బాది తేరుకునేలోపే గొంతును కత్తితో కోసింది. ఆపై రక్తపు మడుగుల్లో శవాన్ని వదిలి నేరుగా రిసెప్షన్ కు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చింది. 'నేను

మిగతా 2వ పేజీలో..

# జగిత్యాల గడ్డపై మళ్లీ జైత్రయాత్ర!

## 20న కేసీఆర్ భారీ బహిరంగ సభకు రంగం సిద్ధం

గులాబీ బాస్ శంఖారావం..

కాంగ్రెస్ కోటలో కలవరం

మళ్లీ అదే గడ్డ.. అదే సెంటిమెంట్..

బీఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి..

భారీగా అనుచరగణం

గులాబీ లీడర్ రీ ఎంట్రీ..

క్యాడర్ లో ఫుల్ జోష్

జగిత్యాల సభతో వచ్చే ఎన్నికలకు రెడీ అనే సంకేతాలు

**పొలిటికల్ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణ రాజకీయాల్లో మరో చారిత్రాత్మక ఘట్టానికి ముహూర్తం ఖరారైంది. ఉద్యమ కాలంలో ఎక్కడైతే జైత్రయాత్రతో ప్రభంజనాన్ని సృష్టించి ఢిల్లీ పీఠాన్ని కదిలించారో, మళ్లీ అదే జగిత్యాల గడ్డపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభకు సిద్ధమయ్యారు. 20వ తేదీన నిర్వహించనున్న ఈ సభను కేవలం చేరికలు, రాజకీయ సమావేశంగా కాకుండా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒక యుద్ధ ప్రకటనగా బీఆర్ఎస్ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి.

మిగతా 2వ పేజీలో..



## జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం: కేటీఆర్

కేసీఆర్ సభకు భారీ ఏర్పాట్లు, పండుగ వాతావరణం

కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన కేటీఆర్

లక్షలాది ప్రజల సమక్షంలో సభ విజయవంతం అవుతుందన్న నమ్మకం

**జగిత్యాల, ఏప్రిల్ 18:**

జగిత్యాలలో ఈ నెల 20న నిర్వహించనున్న బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జగిత్యాలలో

మిగతా 2వ పేజీలో..





## మియాపూర్‌లో చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభం

- మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభం
- ఆధునిక వైద్య సౌకర్యాల పరిశీలన
- ఆరోగ్య రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 18:**

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మియాపూర్‌లోని మాధవ్ నగర్‌లో ప్రణయ చిల్డ్రన్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లినిక్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. హైదరాబాద్ నగరం ఆరోగ్య రంగంలో ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు అత్యాధునిక

మిగతా 2వ పేజీలో..



2

## కోర్టు ధిక్కరణపై అత్తాపూర్ ఆర్డీవోకు జైలు శిక్ష

హైకోర్టు ఆదేశాల అమలులో నిర్లక్ష్యం తీవ్రంగా పరిగణన

పెద్దషాపూర్ భూ వివాద కేసులో కీలక తీర్పు

నెలరోజుల జైలు, జరిమానా విధిస్తూ న్యాయస్థానం ఆగ్రహం



2

## గృహనిర్బంధంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఆగ్రహం

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్‌పై విమర్శలు
- ముఖ్యమంత్రి నివాస ముట్టడి పిలుపు నేపథ్యంలో ఉద్రిక్తత
- నారీశక్తిని అణచలేరని హెచ్చరిక

## తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్ట్‌లకు వేగం

- మౌలిక వసతుల విస్తరణకు చర్యలు
- వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో ప్రాజెక్టులకు ప్రణాళిక
- మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశంలో కీలక ఆదేశాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 18:**

తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను వేగవంతం చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కొత్త విమానాశ్రయాల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు.

శనివారం సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ సదరన్ రీజియన్ అధికారులు, ఏవియేషన్ శాఖ ప్రతినిధులతో కలిసి మంత్రి

మిగతా 2వ పేజీలో..






## ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబాటు

- పీసీసీ అధ్యక్షుడి కీలక వ్యాఖ్యలు
- ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం

3



## సుత్తితో కొట్టా.. కత్తితో గొంతు కోసా..

మొదటిపేజీ తరువాయి

ఒక వ్యక్తిని సుత్తెతో కొట్టా.. కత్తితో గొంతు కోసా.. శవం హోటల్ రూంలో ఉంది.. నేను మీరొచ్చేవరకు రిసెప్షన్ వద్దే వుంటా..' అని చెప్పిందట. సంఘటన స్థలానికి పోలీసులు రాగ అప్పటికే సదరు వ్యక్తి రక్తపు మడుగులో శవంగా పడున్నాడట. సదరు మహిళను పోలీసులు విచారించగా వివాహితనైన తనకు ఏడేళ్ల కొడుకు ఉన్నాడని తెలిపింది. హత్యకు గురైన వ్యక్తి తనకు దూరపు బంధువని అతనితో తనకు వివాహేతర సంబంధం ఏర్పడిందని తెలిపింది. తరుచు డబ్బులకోసం బ్లాక్ మెయిల్ చేస్తుండటంతో విసిగి వేసారి పతకం ప్రకారమే హోటల్ కి పిలిచి హత్య చేసానని తెలిపింది. హత్య చేసిన పిమ్మట ఎలాంటి ఒత్తిడికి లోనవక పోలీసులకు సమాచారం ఇవ్వడం కొత్త తరం కాల్ క్రిమినల్ ట్రెండ్ కి నిదర్శనం అన్నట్టు కనపడుతోంది.

## గృహనిర్బంధంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఆగ్రహం

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్‌పై విమర్శలు
- ముఖ్యమంత్రి నివాస ముట్టడి పిలుపు నేపథ్యంలో ఉద్రిక్తత
- నారీశక్తిని అణచలేరని హెచ్చరిక



హైదరాబాద్, ఏప్రిల్ 18

అక్రమ గృహనిర్బంధాలతో మహిళల ఆగ్రహాన్ని అణచివేయలేరని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్, ఇండీ కూటమి వైఖరిని ఆయన తప్పుబట్టారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో తీసుకువచ్చిన బిల్లును అడ్డుకోవడం మహిళా వ్యతిరేక ధోరణికి నిదర్శనమని అన్నారు. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి నివాస ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు తనను గృహనిర్బంధం చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.
పోలీసు నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో మహిళా ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం సరికాదని ఆయన హెచ్చరించారు. నారీశక్తి తమ హక్కుల సాధన కోసం మరింతగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, మహిళల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి



ఇప్పటికే పండుగ వాతావరణం నెలకొంది అని, ఇక్కడి నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.
కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి జగిత్యాల ప్రజల ఆశీర్వాదంతోనే ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతోందని, బీఆర్ఎస్‌కు మళ్లీ భారీ మద్దతు లభిస్తున్నదని అన్నారు. కేసీఆర్ సంవత్సరం తర్వాత బహిరంగ సభకు హాజరవుతుండటంతో ప్రజల్లో భారీ ఆసక్తి నెలకొందన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ సభను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయంగా చిన్నచిన్న ప్రయత్నాలకు పాల్పడుతున్నారని, మేడిగడ్డ పర్యటనల ద్వారా సభ ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగిత్యాలలో జరిగే సభను అడ్డుకునేందుకు రోడ్ల పనులు చేపడుతున్నారని, ప్రజల రాకను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అయినప్పటికీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా సభను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు.
సభ ఏర్పాట్లపై మాట్లాడుతూ దాదాపు మూడు లక్షల మంచినీటి బాటిల్స్, రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా సాయంత్రం వేళల్లోనే సభ ప్రారంభమవుతుందని, కేసీఆర్ సాయంత్రం 5:30 గంటలకు సభకు చేరుకుంటారని వెల్లడించారు.
ప్రజలు, కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించి సభను విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతులు, మహిళలు, యువత అందరూ కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సంజయ్, కొప్పుల ఈశ్వర్, విద్యాసాగర్ రావు, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. జగిత్యాల సభ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## మియాపూర్‌లో చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి



వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. ప్రభుత్వ రంగంలో వైద్య సౌకర్యాలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ ప్రణయ, డాక్టర్ కె.వి. తేజారెడ్డి పాల్గొన్నారు. వైద్య రంగంలో ఇలాంటి ఆధునిక సౌకర్యాలు పెరగడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.

# జగిత్యాల గడ్డపై మళ్లీ జైత్రయాత్ర!

మొదటిపేజీ తరువాయి

మళ్లీ అదే సెంటిమెంట్.. అదే జోష్!
తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్‌కు జగిత్యాల అంటే ఒక ప్రత్యేకమైన సెంటిమెంట్. గతంలో ఇక్కడి నుంచే ఆయన చేపట్టిన జైత్రయాత్ర రాష్ట్ర రాజకీయ గమనాన్ని మార్చేసింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొంతకాలం మౌనంగా ఉన్న గులాబీ బాస్, ఇప్పుడు మళ్లీ ప్రజల్లోకి వస్తుండటంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పదేళ్ల కాలంలో తన హయాంలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించడంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ సభ సాగనుంది.

**రేవంత్ సర్కార్‌పై అస్త్రశస్త్రాలు**

ఈ బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ తన వాగ్ధాటిని ప్రదర్శించనున్నారని శ్రేణులు చెబుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జరుగుతున్న జాప్యంపై ఆయన విరుచుకుపడే అవకాశం ఉంది. కరెంట్ కోతలు, సాగునీటి కష్టాలు, రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం (రైతుబంధు) నిలిచిపోవడం వంటి అంశాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని రేవంత్ రెడ్డి సర్కార్‌ను ఇరకాటంలో పెట్టేందుకు కేసీఆర్ వ్యూహరచన చేశారు.

**జీవన్ రెడ్డి చేరికతో మారనున్న సమీకరణలు?**

ఈ సభలో మరో కీలక ఘట్టం చోటుచేసుకోనుంది. కాంగ్రెస్ సీనియర్ నేత టి. జీవన్ రెడ్డికి కేసీఆర్ స్వయంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పట్టున్న నాయకుడు బీఆర్ఎస్ గూటికి చేరడం ద్వారా ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ తగులుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోని పలువురు అసంతృప్త నేతలు బీఆర్ఎస్ వైపు చూస్తుండటం, లోపాయికారీ ఒప్పందాలు జరగడం చర్చనీయాంశంగా మారింది.

**గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం**

జైత్రయాత్ర సభ కోసం బీఆర్ఎస్ నాయకత్వం కళ్లు చెదిరే ఏర్పాట్లు చేస్తోంది. జగిత్యాల పట్టణం మొత్తం గులాబీ తోరణాలతో, భారీ కటౌట్లతో నిండిపోయింది. నియోజకవర్గాల వారీగా జన సమీకరణ బాధ్యతలను ముఖ్య నేతలకు అప్పగించారు. ఈ సభ ద్వారా వచ్చే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమరానికి సిద్ధం చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. కార్యకర్తల్లో ఉన్న నైరాశ్యాన్ని తొలగించి, మళ్లీ పోరాట పంథాలోకి తీసుకురావడమే ఈ భారీ వ్యూహం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం.

**ఆపరేషన్ ఆకర్ష్.. కాంగ్రెస్‌కు చెక్!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ నుంచి వలసలు కొనసాగగా, ఇప్పుడు మళ్లీ పరిస్థితి రివర్స్ అవుతున్నట్లు కనిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను గమనిస్తున్న ప్రజలు, నాయకులు మళ్లీ కేసీఆర్ నాయకత్వం వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సభ ద్వారా మరికొంతమంది కీలక నేతలు గులాబీ తీర్థం పుచ్చుకుంటారని సమాచారం. 20వ తేదీన జగిత్యాల వేదికగా కేసీఆర్ చేసే ప్రసంగం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందోనని రాజకీయ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.



జగిత్యాల సభావేదికను పరిశీలిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు, ఇతర ముఖ్యనేతలు...

## కోర్టు ధిక్కరణపై అత్తాపూర్ ఆర్డీవోకు జైలు శిక్ష

- హైకోర్టు ఆదేశాల అమలులో నిర్లక్ష్యం తీవ్రంగా పరిగణన
- పెద్దషాపూర్ భూ వివాద కేసులో కీలక తీర్పు
- నెలరోజుల జైలు, జరిమానా విధిస్తూ న్యాయస్థానం ఆగ్రహం



హైదరాబాద్, ఏప్రిల్ 18:

కోర్టు ఆదేశాలను గౌరవించకపోవడం తీవ్ర పరిణామాలకు దారితీస్తుందనే సందేశాన్ని స్పష్టంగా ఇస్తూ తెలంగాణ హైకోర్టు అత్తాపూర్ ఆర్డీవో కొప్పుల వెంకట్ రెడ్డికి జైలు శిక్ష విధించింది. ప్రభుత్వ అధికారుల బాధ్యతలపై న్యాయస్థానం కఠిన వైఖరిని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామంలోని 74 ఎకరాల భూ వివాదానికి సంబంధించిన కేసులో హైదరాబాద్‌కు చెందిన యూసుఫుద్దీన్ ఖాన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సంబంధిత భూమిపై తగిన నిర్ణయం తీసుకోవడం లేదని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గత ఏడాది ఫిబ్రవరిలో ఆర్డీవోకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లో చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని ఆదేశించినప్పటికీ, అవి అమలులోకి రాకపోవడం వివాదానికి దారితీసింది.
ఆదేశాలను పట్టించుకోకపోవడంతో పిటిషనర్ ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయగా, ఈ కేసును జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం విచారించింది. కోర్టు నిర్ణయించిన గడువును ఉల్లంఘించడం తీవ్రంగా పరిగణించబడింది. గడువు ముగిసిన తర్వాత ఆదేశాలను అమలు చేసినప్పటికీ, అది కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సిందేనని న్యాయస్థానం స్పష్టం చేసింది.
కోర్టు ఆదేశాలను సమయానికి అమలు చేయకపోవడం ద్వారా న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిందని ధర్మాసనం అభిప్రాయపడింది. అధికార పదవిలో ఉన్నవారు చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. నిర్లక్ష్యం, ఆలస్యం వంటి కారణాలను కోర్టు సమర్థించబోదని స్పష్టం చేసింది.
ఈ నేపథ్యంలో ఆర్డీవోకు నెల రోజుల జైలు శిక్ష విధించడంతో పాటు రూ.2,000 జరిమానా కూడా విధిస్తూ తీర్పునిచ్చింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనపు శిక్షను కూడా అనుభవించాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ తీర్పు అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ అధికారులకు ఇది ఒక హెచ్చరికగా నిలిచే తీర్పు అని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కోర్టు ఆదేశాలను కచ్చితంగా పాటించడం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా స్పందించడం అత్యవసరమని సూచిస్తున్నారు. న్యాయవ్యవస్థ పట్ల గౌరవం, బాధ్యతతో వ్యవహరించకపోతే ఇలాంటి కఠిన చర్యలు తప్పవని ఈ తీర్పు ద్వారా స్పష్టమవుతోంది.



## తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్ట్‌లకు వేగం

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించినట్లు మంత్రి వెల్లడించారు. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను త్వరగా సిద్ధం చేయాలని, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఉత్తర తెలంగాణలో రవాణా సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ నిర్మాణానికి గతంలో ప్రతిపాదించిన స్థలం అనుకూలంగా లేదని కేంద్రం సూచించిన నేపథ్యంలో కొత్త ప్రదేశాలపై లోతైన అధ్యయనం చేయాలని మంత్రి సూచించారు. సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలో పారిశ్రామిక, పర్యాటక, రవాణా రంగాలకు మరింత ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధికి ఈ మౌలిక వసతులు కీలకంగా మారనున్నాయని మంత్రి స్పష్టం చేశారు.

## రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

- బీజేపీతో సంబంధాలపై ఆరోపణలు
- ఢిల్లీ ఘటనను ప్రస్తావించిన మాజీ మంత్రి
- కాంగ్రెస్ నాయకత్వంపై ప్రశ్నలు

హైదరాబాద్, ఏప్రిల్ 18

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి రాజకీయ విధానాన్ని "హైబ్రిడ్ మోడల్ కాదు, కేంద్రంలోని బీజేపీ పెద్దలతో కుదుర్చుకున్న క్రాస్ బ్రీడ్ బంధం"గా ఆయన వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ఇళ్లను ముట్టడించాలని బీజేపీ పిలుపునిచ్చిన సమయంలో, రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ కేంద్రమంత్రి ఇంటికి వెళ్లి భోజనం చేయడం అనుమానాలకు తావిస్తోందని హరీష్ రావు ఆరోపించారు. ఈ చర్య రాజకీయంగా విరుద్ధ సంకేతాలు ఇస్తోందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు ఈ పరిణామాలు తెలుసా? అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా జరిగే చర్యలపై వారు స్పందిస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు స్పష్టత లేవని, ప్రజలకు భిన్న సంకేతాలు వెళ్తున్నాయని హరీష్ రావు విమర్శించారు. రాజకీయంగా పారదర్శకత అవసరమని, ప్రజలకు నిజాయితీగా వ్యవహరించాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య విమర్శల యుద్ధం మరింత తీవ్రతరం అవుతున్నదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ప్రతిపాదన

మొదటిపేజీ తరువాయి



బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు వల్ల దేశంలో పెరుగుతున్న ఉక్కు అవసరాలను తీర్చడమే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని సీఎం వివరించారు. సంప్రదాయ ఉక్కు పరిశ్రమల వల్ల ఉత్పత్తి అయ్యే కాలుష్యాన్ని తగ్గిస్తూ, హైడ్రోజన్ ఆధారిత సాంకేతికతతో గ్రీన్ స్టీల్ ఉత్పత్తి చేయడం ద్వారా సుస్థిర అభివృద్ధికి దోహదం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు అమలు అయితే తెలంగాణ మాత్రమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తుందని ఆయన స్పష్టం చేశారు.
అదేవిధంగా రాష్ట్రంలో పాత వాహనాల స్క్రాప్‌ను ఉపయోగించి ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. ఈ చర్యల ద్వారా వ్యర్థాలను తగ్గించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని వివరించారు. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ఉత్పత్తిలో హైదరాబాద్‌ను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే సామర్థ్యం రాష్ట్రానికి ఉందని, ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, నైపుణ్యాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.
హైదరాబాద్‌లో హైడ్రోజన్ టెక్నాలజీ ఆధారంగా గ్రీన్ స్టీల్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఆటోమొబైల్, రక్షణ రంగాలకు అవసరమైన అధునాతన ఉత్పత్తుల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడం అత్యవసరమని, దీనివల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయని వివరించారు.
మెషిన్ టూల్స్, రోబోటిక్స్, ఆటోమేషన్ రంగాల్లో తెలంగాణను హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక పార్క్ ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి కోసం జాతీయ స్థాయి శిక్షణ సంస్థలను హైదరాబాద్‌లో స్థాపించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా యువతకు అత్యాధునిక సాంకేతిక విద్య అందించి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తయారుచేయవచ్చని తెలిపారు.
హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా మార్చే లక్ష్యంతో పర్యావరణ హిత విధానాలను అమలు చేయాలని సీఎం సూచించారు. వాహనాలను దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం, శుభ్రమైన ఇంధన వినియోగాన్ని పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశ్రామిక వృద్ధి —ఈ మూడు లక్ష్యాలను సమన్వయం చేస్తూ తెలంగాణను ముందుకు తీసుకెళ్లే ప్రణాళికలను కేంద్రానికి వివరించారు.
ఈ సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రతిపాదనలు కీలకంగా మారనున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబాటు: మహేష్ కుమార్ గౌడ్

- పీసీసీ అధ్యక్షుడి కీలక వ్యాఖ్యలు
- ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం
- సంక్షేమం, సమానత్వమే లక్ష్యమని స్పష్టం



హైదరాబాద్, ఏప్రిల్ 18

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరిగేలా పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సామాన్య ప్రజలపై భారం పెంచే నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

మహిళలు, యువత, రైతుల అభ్యున్నతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ఎప్పటినుంచో మద్దతు ఇస్తోందని, సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సమతుల్యత సాధ్యమవుతుందని వివరించారు.

రైతుల సమస్యలపై కూడా ఆయన స్పందిస్తూ, వ్యవసాయ రంగానికి అనుకూల విధానాలు తీసుకురావాలని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన మద్దతు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ ఎప్పటికీ ముందుంటుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, సమానత్వం, సంక్షేమం దిశగా ముందుకు సాగుతుందని నాయకులు తెలిపారు.

# 44.6 డిగ్రీల రికార్డు

- తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది..
- ఉదయం నుంచే భానుడి బీభత్సం
- కొమురంభీమ్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రత
- ప్రజలకు జాగ్రత్తలు సూచించిన వాతావరణ శాఖ

హైదరాబాద్, ఏప్రిల్ 18

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం తొమ్మిది గంటల నుంచే బయటకు రాలేని పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు ఉక్కపోతను అనుభవిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి.

హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం కొమురంభీమ్ జిల్లాలోని కెరమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే నిజామాబాద్ జిల్లాలోని మొండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ గణాంకాలు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎంత పెరిగిందో స్పష్టంగా చూపిస్తున్నాయి.

గత సంవత్సరం ఇదే రోజుతో పోలిస్తే ఈసారి ఉష్ణోగ్రతలు మూడు నుంచి నాలుగు డిగ్రీల వరకు అధికంగా నమోదవుతున్నాయి. గత ఏడాది అత్యధికంగా 43.4 డిగ్రీలు నమోదైతే, ఈసారి 44.6 డిగ్రీలకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఎండల తీవ్రత కారణంగా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, ఎక్కువగా నీరు తాగాలని, శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని సూచించారు. మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలపై రక్షణ కోసం టోపీ, గుడ్డలు ఉపయోగించాలని, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు. సూర్యరశ్మి నేరుగా తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎండలు మరికొన్ని రోజులు కొనసాగనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వేసవి ప్రభావాన్ని తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.

# ఉద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ ఆందోళన

- కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- డీఏలు పెండింగ్, సీపీఎస్ రద్దుపై నిర్లక్ష్యం ఆరోపణ
- పెన్షనర్ల పరిస్థితిపై ఆవేదన వ్యక్తం
- మృతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 18:

తెలంగాణలో ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై బీఆర్ఎస్ నాయకుడు దేవిప్రసాద్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఆరోపించారు.

సీపీఎస్ రద్దుపై ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కమిటీ కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ నిర్లక్ష్యం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా మారిందని దేవిప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు సరైన సహాయం అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ విధానాల వల్లనే ఇప్పటివరకు 86 మంది పెన్షనర్లు మృతి చెందారని ఆరోపించారు.

మృతిచెందిన రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1.20 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పట్టించుకోకపోతే ఉద్యమాలు మరింత తీవ్రం అవుతాయని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు రావాలని సూచించారు.

ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు కీలకంగా మారనున్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




# బాండెడ్ కార్మికుల విముక్తికి ప్రభుత్వం కట్టుబాటు



హైదరాబాద్, ఏప్రిల్ 18:

అమీర్‌పేట్‌లోని మ్యారీగోల్డ్ హోటల్‌లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కీలక ప్రకటనలు చేశారు. 2021 నుంచి 2025 మధ్య రాష్ట్రంలో మొత్తం 673 మంది బాండెడ్ కార్మికులను రక్షించామని వెల్లడించారు. బాండెడ్ లేబర్ నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. బాధితులను గుర్తించి వారిని విముక్తి చేయడమే కాకుండా, పునరావాసం కల్పించడంలో కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితులను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా 24 గంటలపాటు పనిచేసే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 8069434343ను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఎవరైనా బాండెడ్ కార్మికుల సమస్యలను గమనిస్తే వెంటనే ఈ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

బాధితులకు పునరావాసం కల్పించడంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మంత్రి ప్రకటించారు. జీవనోపాధి అవకాశాలు, నివాస సౌకర్యాలు కల్పించడం ద్వారా వారికి గౌరవప్రదమైన జీవితం అందించడమే లక్ష్యమని వివరించారు. బాండెడ్ కార్మిక వ్యవస్థ సమాజానికి మచ్చగా నిలుస్తోందని, దీనిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం, అధికారులు, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. బాధితుల పునరావాసం, అవగాహన కార్యక్రమాలు మరింతగా విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో అధికారులు, నిపుణులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బాండెడ్ కార్మికుల నిర్మూలనలో సమిష్టి కృషి అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

# ఫేక్ పార్సిల్ కాల్స్‌పై తెలంగాణ పోలీసుల హెచ్చరిక

- మాదక ద్రవ్యాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు
- సైబర్ నేరాలపై జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి




హైదరాబాద్, ఏప్రిల్ 18

ఫేక్ పార్సిల్ కాల్స్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలపై తెలంగాణ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఇటీవల "మీ పేరుతో పార్సిల్‌లో మాదక ద్రవ్యాలు ఉన్నాయి" అంటూ కాల్స్ చేసి భయపెట్టి డబ్బులు దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయని హెచ్చరించారు.

ఈ మోసాల్లో భాగంగా కేటుగాళ్లు పోలీసులుగా, కస్టమ్స్ అధికారులుగా నటిస్తూ బాధితులను భయపెడుతున్నారు. మీ ఆధార్, వివరాలతో పార్సిల్ బుక్ అయిందని చెప్పి, వెంటనే చెల్లింపులు చేయాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. భయాందోళనలకు గురైన కొందరు ప్రజలు డబ్బులు చెల్లించి మోసపోతున్న ఘటనలు నమోదవుతున్నాయి. ఇలాంటి కాల్స్ వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదని పోలీసులు సూచించారు. ఫోన్ ద్వారా ఎవరైనా డబ్బులు అడిగితే అది మోసమేనని గుర్తించాలన్నారు. ముఖ్యంగా అపరిచిత నంబర్ల నుంచి వచ్చే వీడియో కాల్స్ లేదా ఫోన్ కాల్స్‌లో వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు చెప్పకూడదని హెచ్చరించారు.

ప్రజలు ఈ తరహా మోసాల నుంచి రక్షణ పొందాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు తెలిపారు. తెలియని లింక్‌లు ఓపెన్ చేయకూడదు, ఎవరైనా ఒత్తిడి తీసుకొస్తే వెంటనే కాల్ కట్ చేయాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్ వస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

సైబర్ నేరాలు రోజురోజుకు కొత్త రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. అవగాహనతోనే మోసాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ విషయంలో కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఫేక్ పార్సిల్ కాల్స్ వంటి మోసాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండి తమ ఆస్తులను, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవాలని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నాచారం పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం

- గిడ్డంగిలో మంటలు.. సరుకు పూర్తిగా దగ్ధం
- అగ్నిమాపక సిబ్బంది గంటల తరబడి శ్రమ
- ప్రాణనష్టం లేదు.. కారణాలపై దర్యాప్తు



హైదరాబాద్, ఏప్రిల్ 18

హైదరాబాద్ నగరంలోని నాచారం పారిశ్రామిక వాడలో శనివారం సంభవించిన భారీ అగ్నిప్రమాదంపై తాజా వివరాలు వెలుగులోకి వచ్చాయి. నాచారం నుంచి చిలుకానగర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న గిడ్డంగిలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

ప్రమాదం సమయంలో గిడ్డంగిలో ఉన్న సరుకు మొత్తం మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. మంటల తీవ్రత కారణంగా దట్టమైన పొగ ఆకాశాన్ని కమ్మేసి పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అగ్ని వ్యాప్తి పక్కనే ఉన్న ఇతర యూనిట్లకు కూడా విస్తరించినట్లు సమాచారం.

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక దళాలు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు ప్రారంభించాయి. కొంతసేపటి పాటు మంటలు అదుపులోకి రాకపోవడంతో అనేక ఫైర్ ఇంజిన్లు వినియోగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మంటలను అదుపులోకి తీసుకురావడానికి సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు.

ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. అయితే ఆస్తి నష్టం మాత్రం భారీగా జరిగినట్లు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని, పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

ప్రమాదం కారణంగా నాచారం-చిలుకానగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌ను తాత్కాలికంగా నిలిపివేసి, ఇతర మార్గాలకు మళ్లించారు. ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ ఘటనతో నాచారం పారిశ్రామిక వాడలో భద్రతా చర్యలపై మరోసారి చర్చ ప్రారంభమైంది. పరిశ్రమల్లో అగ్ని భద్రత ప్రమాణాలను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# ఎన్నికల బందోబస్తుకు వెళ్తున్న హోమ్ గార్డులకు కిట్ల పంపిణీ

- సంగారెడ్డి జిల్లా పోలీసుల ప్రత్యేక ఏర్పాట్లు
- ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం
- ఎస్పీ పరితోష్ పంకజ్ సూచనలు

సంగారెడ్డి, ఏప్రిల్ 18:

తమిళనాడు సాధారణ ఎన్నికల బందోబస్తు విధులకు వెళ్తున్న 38 మంది హోమ్ గార్డ్ సిబ్బందికి సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ మెడికల్ మరియు అవసరాల కిట్లను పంపిణీ చేసింది. విధుల్లో పాల్గొనే సిబ్బంది ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ విధుల్లో ఉండే ప్రతి సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల బందోబస్తు వంటి బాధ్యతాయుత పనుల్లో అప్రమత్తతతో పాటు ఆరోగ్యం కూడా కీలకమని పేర్కొన్నారు. పంపిణీ చేసిన కిట్లలో ప్రాథమిక ఔషధాలు, బిస్కెట్లు, తక్షణ అవసరాలకు ఉపయోగపడే సామగ్రిని అందించారు. దీర్ఘకాల విధుల్లో అలసటను తగ్గించడంలో, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనడంలో ఇవి ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుంచి వెళ్లే సిబ్బంది క్రమశిక్షణ, సమర్థతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. విధుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. హోమ్ గార్డులు పోలీస్ శాఖలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే హోమ్ గార్డులకు అందించిన ఈ సహాయం వారికి ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

- దక్షిణాది రాష్ట్రాల మద్దతు కోసం ముందుకు వస్తానన్న సీఎం
- డీలిమిటేషన్ పేరుతో కుట్రలు చేస్తున్నారని బీజేపీపై ఆరోపణలు
- మహిళా సాధికారతపై కాంగ్రెస్ కట్టుబాటు పునరుద్ఘాటన




ఢిల్లీ, ఏప్రిల్ 18:

మహిళా రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృత వ్యాఖ్యలు చేశారు. 2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలోపు మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తే తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడాన్ని దేశ ప్రయోజనాల దృష్ట్యా ఒక ముఖ్య పరిణామంగా అభివర్ణించారు. ఇది కేవలం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో ఈ పరిణామం కీలకమైందని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలు చేసి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని ప్రయత్నించిందని ఆరోపించారు. ఈ కుట్రను అడ్డుకోవడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమైందని తెలిపారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తరాది, దక్షిణాది మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నించడం ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో ఎలాంటి అడ్డంకులు లేవని, చిన్న సవరణలతో వెంటనే అమలు చేయవచ్చని ఆయన సూచించారు. ముఖ్యంగా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా రిజర్వేషన్లు ఉండాలని డిమాండ్ చేశారు. ఇది సమగ్ర సామాజిక న్యాయానికి అవసరమని పేర్కొన్నారు.

బీజేపీకి 400కు పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. లోక్‌సభ సీట్లను 850కి పెంచి శాశ్వత అధికారాన్ని కైవసం చేసుకోవాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. ఈ విధానం ప్రజాస్వామ్యానికి ముప్పు అని వ్యాఖ్యానించారు. సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే ఇండియా కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇస్తుందని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం రాజకీయ విభేదాలను పక్కనబెట్టి కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రాజకీయాల కంటే దేశమే ముఖ్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా సాధికారత కాంగ్రెస్ సిద్ధాంతాల్లో ప్రధాన భాగమని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ వంటి నాయకత్వం దేశానికి మార్గదర్శకమైందని గుర్తుచేశారు. బీజేపీ నుంచి ఇప్పటివరకు మహిళా అధ్యక్షురాలు లేకపోవడం వారి మహిళా దృక్పథాన్ని చూపిస్తుందని విమర్శించారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, చట్టసభల్లో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం సమాజ పురోగతికి అవసరమని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు దేశ రాజకీయాల్లో ఒక చారిత్రక అడుగు అవుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుతూ, సమాన అవకాశాలు కల్పించే విధంగా కేంద్రం ముందుకు రావాలని ఆయన కోరారు. దేశ సమగ్రత, సమాన అభివృద్ధి లక్ష్యంగా అన్ని నిర్ణయాలు ఉండాలని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## పటాన్‌చెరు అభివృద్ధికి కాట శ్రీనివాస్ గౌడ్ కృషి

### సచివాలయంలో మంత్రి గడ్డం వివేక్‌తో కీలక భేటీ



**రామచంద్రపురం, ఏప్రిల్ 18 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి మరియు ఇతర స్థానిక సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు.పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధి కోసం కాట శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న కృషిని మంత్రి అభినందించినట్లు సమాచారం. ఈ భేటీ పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం



**రామచంద్రపురం, ఏప్రిల్ 18 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.వేడుకలకు ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన

### బిజెపి ఎంపీ ని బర్త రఫ్ చేయాలి



**వెల్దుర్తి ఏప్రిల్ 18,(సిరి న్యూస్ ):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మీడియా సమావేశం నిర్వహించి, పార్లమెంటు సమావేశంలో బిజెపి ఎంపీ తేజస్విసూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ విభజన ను ఇండియా, పాకిస్తాన్ తో పోల్చడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేవని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎన్నో సంవత్సరాలు ప్రజలు పోరాటం చేశారని, అలాంటి చారిత్రాత్మక ఉద్యమాన్ని అవమానించేలా మాట్లాడడం తగదని అన్నారు. బిజెపి పార్టీకి మొదటి నుంచి తెలంగాణ పట్ల చిత్త శుద్ధి లేదన్నారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలను గౌరవించాలని, ప్రజల మనోభావాలను దెబ్బ తీసే వ్యాఖ్యలను చేసిన బిజెపి నాయకుల వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడిడు పిల్లలు బడిలోనే ఉండాలి







- **ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి**
- **మెదక్ జిల్లా విద్యాధికారిణి శ్రీమతి విజయ**

**మెదక్ఏప్రిల్,18(సిరిన్యూస్)**

బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలిని జిల్లా విద్యాధికారిణి విజయ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం హవేలీ ఘనపూర్ మండల పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారిణి విజయ హాజరై మాట్లాడుతూ బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో సకల వసతులు ఉన్నాయ ని,పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలో లభిస్తుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు మంచి అవకాశం అని విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు, యువత గ్రామ పెద్దలు అందరూ సహకరించాలన్నారు. హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ మాట్లాడుతూ. వచ్చే విద్యా సంవత్సరం నాటికి మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రభుత్వం కల్పించిన ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వ హించి,బడిబాటకు సంబంధించిన కరప త్రంను విడుదల చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సీఎంఓ అధికారి రాజు,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, మల్లారెడ్డి, శ్రీనివాస్,శశి కుమార్, ఎల్లం, రాజు, సంతోషి కుమారి, కృష్ణవేణి, విమల, గంగమణి,స్వప్న రాజేందర్ రెడ్డి, చక్రపాణి శశి కుమార్ రెడ్డి, సందీప్ కృష్ణ , త్యార్ల శ్రీనివాస్, మరియు ప్రజా ప్రతినిధులు గ్రామ యువత విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దండం పెట్టి చెప్పతున్న హెల్మెట్ ధరించండి





- **వాహనదారులకు హెల్మెట్ ధరించాలని వేడుకున్న పోలీస్ అధికారులు**

**నర్సాపూర్ ఏప్రిల్ 18 (సిరి న్యూస్)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అరైవు-అలైవ్ కార్యక్రమం నిర్వహించారు నర్సాపూర్ పట్టణంలోని వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సురక్షితంగా గమ్యాన్ని చేరాలని పోలీస్ అధికారి కె జగన్నాథం ద్విచక్ర వాహన దారులకు చేతులు జోడించి నమస్కారం చేశారు ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని మీ ప్రాణాలతో పాటు మీ కుటుంబ సభ్యులను ఒక్కసారి గుర్తు చేసుకొని ప్రయాణించాలని కుటుంబ సభ్యులకు తోడుగా అండగా ఉండాలి అని అన్నారు హెల్మెట్ ,సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు గులాబీ పువ్వు ఇచ్చి శాలువాలతో సన్మానించారుఇట్టి కార్యక్రమములో యస్. ఐ ఏ. రంజిత్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పెయింటర్ మృతి

**కొండాపూర్ ఏప్రిల్ 18 (సిరి న్యూస్ )**



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి పెయింటింగ్ వేస్తున్న కూలి మృతి చెందిన సంఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ ఐ సోమేశ్వరి కథనం ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎండి జమాల్(36) పెయింటింగ్ కూలి పనులు చేస్తూ కుటుంబ జీవనాన్ని పోషిస్తున్నాడు. గ్రామానికి చెందిన తెనుగు విట్టల్ కూతురు పెళ్లికి ఇంటికి పెయింట్ వేసేందుకు శనివారం జమాల్ కూలి పనులకు వెళ్లారు. ఇంటి పై గోడలకు పెయింటింగ్ వేస్తున్న క్రమంలో పెయింటింగ్ రోలర్ ఇంటి పైకి వెళ్లి వెళ్తున్న విద్యుత్ తీగల కు తగిలి జమాల్ కింద పడ్డారు. తలకు తీవ్ర గాయాలపాలైన జమాల్ ను స్థానికులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు ధృవీకరించారు. వృత్తిని భార్య ఆస్గరి బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమేశ్వరం వెల్లడించారు.

# తెల్లాపూర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణలపై అధికారుల కఠిన చర్యలు







- **అక్రమ షెడ్లు, డబ్బాలు తొలగింపు — పాదచారులకు ఊరట**

**రామచంద్రపురం, ఏప్రిల్ 18 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని తెల్లాపూర్ డివిజన్‌లో ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటైన షెడ్లు, డబ్బాలను అధికారులు తొలగించారు. పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తూ, రాకపోకలకు ఆటంకంగా మారిన అక్రమ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.మున్సిపల్ సిబ్బంది, స్థానిక అధికారుల సమన్వయంతో చేపట్టిన ఈ చర్యల్లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లు, డబ్బాలు, ఇతర నిర్మాణాలను తొలగించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించరాదని, ప్రజలు నిబంధనలు పాటించాలని అధికారులు హెచ్చరించారు.ఇలాంటి అక్రమ నిర్మాణాలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ చర్యలతో పాదచారులకు ఇబ్బందులు తగ్గడంతో స్థానికులు అధికారుల చర్యలను అభినందించారు.

# విపక్షాలకు వ్యతిరేకంగా కొంపల్లి బిజెపి ఆధ్వర్యంలో నిరసన





కొంపల్లి.ఏప్రిల్.18( సిరి న్యూస్).

శుక్రవారం నాడు పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లుకు కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు వ్యతిరేకించడంతో బిల్ పాస్ కాకపోవడానికి వ్యతిరేకిస్తూ నేడు బిజెపి కొంపల్లి అధ్యక్షులు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి మరియు రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సరిత రావు ముఖ్య అతిథులుగా శనివారం నాడు కొంపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాచ్, నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలకు కూటమికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొతులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సరిత రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలకు రాజ్యాధికారంలో చట్టబద్ధత కల్పించే విధంగా పెట్టిన ఈ బిల్లుకు కాంగ్రెస్ మితపక్షాలు వ్యతిరేకించడం మహిళలపై వారికి ఉన్న అక్కసును తెలుపుతుందని గత అనేక దఫాలుగా కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ఈ బిల్లు పెట్టే ఆలోచన చేయలేదని మండిపడ్డారు.ఇప్పుడు ప్రతిపక్ష హోదాలో వారు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటింగ్ వేయడం హేయమైన చర్య. నిన్న పార్లమెంట్లో జరిగిన తీరుని యావత్ భారత మహిళా లోకం మొత్తం వ్యతిరేకిస్తుందని అన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిగతా పక్షాలను భూస్థాపితం చేసే విధంగా మహిళలోకం కంకణం కట్టుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జనార్దన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు శివాజీ రాజు,శంకర్ నాయక్, అశోక్,కొంపల్లి నాయకులు నరసింహ, చక్రధర్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, సందీప్, శివ కుమార్, మహేందర్ సాగర్,అశ్విన్ తిరుపతి, దుర్గ, పెద్దబుద్ధుల ఆశ, లతా మహేశ్వరి, సూర్యకల, మాధురి, శోభారెడ్డి, శుశీల, నాగమణి, సీతదేవి, లక్ష్మి, వేదదేవి, సౌమ్య, సంజన, గీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో స్కూల్ బస్సు డ్రైవర్ వీరంగం



కొండాపూర్ ఏప్రిల్ 18 (సిరి న్యూస్ )

మద్యం మత్తులో ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్ రోడ్డుపై వీరంగం సృష్టించారు. శనివారం మల్కాపూర్ రావుస్ స్కూల్ నుంచి మధ్యాహ్నం మల్లేపల్లి గుంతపల్లి గొల్లపల్లి గ్రామాల విద్యార్థులను ఇంటిదగ్గర దింపేశారు. తిరిగి సాయంత్రం మల్కాపూర్ పైపు వెళ్తున్న బస్సు మల్లెపల్లి శివారులోని విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టి కాలువలోకి వెళ్ళింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై సోమేశ్వరి సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ కి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల నిర్వహించారు. డ్రైవర్ 170% ఆల్కహాల్ సేవించినట్లు పరీక్షల్లో తేలిందని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు.

# దూలపల్లిలో ఉచితంగా ఇంటింటికీ చెత్త సేకరణ చేపట్టాలి

- **ఉపకమిషనర్ కి వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు.**
- **ప్రజలకు భారంగా మారుతున్న వైనం.**

కొంపల్లి.ఏప్రిల్.18(సిరి న్యూస్).



దూలపల్లి 289వ డివిజన్ పరిధిలో మున్సిపల్ అధికారులు చేపట్టిన ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం ప్రజలపై ఆర్థిక భారంగా మారిందని దీనిని వెంటనే ఉచితంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు శనివారం నాడు డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా దూలపల్లి గ్రామం మున్సిపల్ కార్పొరేషన్ (CMC) పరిధిలోకి మారిన తర్వాత ఇంటి పన్నులు భారీగా పెరిగాయని, ఇప్పటికే ప్రజలు అధిక పన్నులతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.దీనికి తోడు ఇప్పుడు బయటి వ్యక్తుల ద్వారా చెత్త సేకరణ చేస్తూ నెలకు 150 రూపాయలు వసూలు చేయడం సామాన్యులకు, ముఖ్యంగా అద్దెకు ఉండేవారికి పెను భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.నెలకు 150 రూపాయలు చెల్లించలేక కొందరు ప్రజలు రాత్రి సమయాల్లో ఖాళీ ప్లాట్లలో రోడ్ల పక్కన చెత్తను పారవేస్తున్నారని దీనివల్ల ఉదయం మున్సిపల్ సిబ్బందికి శ్రమ పెరగడమే కాకుండా డివిజన్ అంతా అపరిశుభ్రంగా మారుతోందని గతంలో గ్రామ పంచాయతీ ఉన్నప్పుడు ఏ విధంగా అయితే రిక్షాల ద్వారా ఉచితంగా చెత్తను సేకరించారో, అదే విధంగా ఇప్పుడు కూడా మున్సిపల్ సిబ్బందిని పెంచి ఉచిత సేవలు అందించాలని కోరారు.ఒకవేళ మున్సిపల్ సిబ్బందితో సాధ్యం కాకపోతే ప్రైవేట్ కాంట్రాక్టర్లే ఆ భారాన్ని భరించాలి తప్ప ప్రజల నుంచి పైసా కూడా వసూలు చేయకూడదని ప్రజల శ్రేయస్సు దృష్ట్యా మున్సిపల్ అధికారులు ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని, తక్షణమే ఉచిత చెత్త సేకరణను ప్రారంభించి దూలపల్లి డివిజన్‌ను క్లీన్ సిటీగా మార్చాలని ఆయన కోరారు.

# పెద్దగొట్టిముక్ల గ్రామానికి వైకుంఠ రథం అందజేసిన ఫ్లేమ్మింగ్ కంపెనీ యాజమాన్యం



శివంపేట ఏప్రిల్ 18( సిరి న్యూస్ )

ఫ్లెమింగ్ కంపెని యాజమాన్యన్ని ఒప్పించి పెద్దగొట్టిముక్ల గ్రామానికి వైకుంఠ రథాన్ని సాధించిన మన గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు..గత రెండు నెలల క్రితం ఫ్లెమింగ్ కంపెనీ ఎండీ ప్రకాష్ రాంకుమార్ హెచ్ ఆర్ మనోహర్ రాజేందర్ కలసి గ్రామానికి వైకుంఠ రథం కావాలని అడగడం జరిగింది కచ్చితంగా మీ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని చెప్పి రెండు నెలల లోపల వైకుంఠ రథం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం 3 లక్షల రూపాయలతో చేయించిన వైకుంఠ రథన్ని కంపెనీ హెచ్ ఆర్ రాజేందర్ మన గ్రామ సర్పంచ్ యం.నవీన్ మాజీ ఎంపీటీసీ ధర్మారెడ్డి పాలకవర్గంతో కలసి రానున్న రోజుల్లో కూడా గ్రామాభివృద్ధి సహకరిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఆంజనేయులు మరియు వార్డు సభ్యులు బేరి సాయి కుమార్ కాళ్ళ హరీష్ మంత్రి ఎలెందర్ చాకలి ఎలెందర్ గారు నాయకులు మురళీ మనోహర్ రెడ్డి వీరా రెడ్డి బొడ్డు మల్లేశం బింగి కృష్ణ కమ్లి నాగేష్ గమాసయ్య పోచయ్య సామల వెంకటేష్ గారు మోకాల శ్రీనివాస్ జంగం మల్లేశం అరవింద్ రెడ్డి అనిల్ రెడ్డి మంగలి అజయ్ మాదారం రాజశేఖర్ మంగలి శ్రీనివాస్ గారు చంద్రా రెడ్డి జిట్ట నాగరాజు మాదారబోయిన రమేష్ మంగలి నిఖిల్ మోకాల కిరణ్ సామల రాము మాదారబోయిన మల్లేశం కల్వగురి ఆనంద్ అబ్బసాన్ని బాలు యాదవ్ వాకిటి పెంటా రెడ్డి కొత్తల మల్లేష్ కమ్మరి మల్లేశం పాల్గొనడం జరిగింది.

# మహిళా బిల్లు నెగ్గక పోవడాన్ని నిరసిస్తూ బిజెపి రాస్తారోకో.. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

రామాయంపేట, ఏప్రిల్ 18(సిరి న్యూస్)



పార్లమెంటులో మహిళ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఇండి కూటమి ఓటు వేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం నాడు రామాయంపేట పట్టణంలోని మెయిన్ రోడ్డు వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూ మహిళలకు మేలు చేసేలా తెచ్చిన మూడు బిల్లులు నెగ్గకపోవడం... దేశ ప్రజాస్వామ్యానికి ఏప్రిల్ 17 చీకటి రోజు అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ 33% రిజర్వేషన్లతో 'మహిళా నేతృత్వంలో అభివృద్ధి'కి బాటలు వేస్తుంటే, కాంగ్రెస్ మరియు 'ఇండి' కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయన్నారు.మహిళా రిజర్వేషన్ల పై కాంగ్రెస్ కూటమి కాలకూట విషం కక్కిందన్నారు. త్వరలోనే మహిళలంతా కలిసి కాంగ్రెస్ కూటమిని ఓడించే రోజులు రాబోతున్నాయని రాగి రాములు తెలిపారు.డీలిమిటేషన్ సాకుతో, ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం అన్నారు.ఈ రాస్తారోకో కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, రామాయంపేట కౌన్సిలర్ శంకర్ గౌడ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు కన్నయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు భాను రామాయంపేట మాజీ అధ్యక్షుడు దయానంద రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి అనిల్ బిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల శేఖర్ భూత అధ్యక్షులు నాగరాజు సంతోష్ అనిల్ మరియు మండల ఉపాధ్యక్షుడు శ్యామలాచారి పేట పట్టణ నాయకులు యాదగిరి యాదవ్ మరియు సీనియర్ నాయకులు దామోదర్ రావు పట్టణ ఉపాధ్యక్షులు మరుకు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన బద్దూరి



న్యూఢిల్లీ ఏప్రిల్ 18,సిరిన్యూస్


తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ రెడ్డి సంఘాల అడహాక్ కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . శనివారం ఢిల్లీలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిలతో పాటు పలువురు నేతలతో కలసి ముఖ్యమంత్రి రేవంతరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా రెడ్డిల అభ్యున్నతికోసం సంఘాలు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రికి అయన వివరించారు. అంతకుముందు అయన రాజ్యసభ సభ్యుడిగా ఇటీవలే ప్రమాణం చేసిన వేం నరేందర్ రెడ్డి సైతం కలిసి పుష్పగుచ్ఛము అందించారు. ఆయనతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# జనగణన సర్వే కోసం సిబ్బందికి శిక్షణ

- **మెదక్ ఆర్డిఓ రమాదేవి.**

రామాయంపేట, ఏప్రిల్ 18(సిరి న్యూస్)

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన గణన సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు. రామాయంపేట మండల కేంద్రంలో సూపర్వైజర్లు, ఎలిమినేటర్లకు నిర్వహిస్తున్న జనగణన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. మండల వ్యాప్తంగా 16 గ్రామపంచాయతీలలో మొత్తం 52 మంది సిబ్బంది జన గణనలో పాల్గొననున్నట్లు తెలిపారు. వారికి రెండు రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మొదటిరోజు 26 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు, రెండవ రోజు మరో 26 మందికి శిక్షణ పూర్తి చేసి వారికి జన గణన మెటీరియల్ పంపిణీ చేస్తామని తెలిపారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు పాటిస్తూ జన గణనలో పాల్గొనాలని, ఎలాంటి తప్పులు లేకుండా జనగణన నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజనీకుమారి, డిప్యూటీ తహసిల్దార్ నవీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ప్రజాభిప్రాయానికే పెద్దపీట.. అవసరమైతే రద్దు





- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్ ఏప్రిల్ 18 సిరి న్యూస్**

ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్లో ఏర్పాటు చేయదలచిన సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఎస్టీపీ నీ తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వేనెంబర్ లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శరత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగునీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్.టి.పి ప్లాంటు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో మెజార్టీ ప్రజలు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టీపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్ ,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అమీన్పూర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బరాయుడు చుట్టుపక్కల కాలనీ ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒంటిపై డీజిల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మెదక్,ఏప్రిల్ 18 పాపన్నపేట (సిరి న్యూస్):**



మద్యం మత్తుకు బానిసై ఒంటిపై డీజిల్ పోసుకుని ఓ వ్యక్తి ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన శనివారం మండల పరిధిలోని యూసుఫ్ పేటలో జరిగింది. పాపన్నపేట పోలీసులు,కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన నర్రా నరేష్(39) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కాగా గత కొన్ని నెలలుగా మద్యానికి బానిసై అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చి మద్యానికి డబ్బులు ఇవ్వాలని తరచూ గొడవ చేస్తూ ఉండేవాడు. అయితే ఈ నెల 16 గురువారం మద్యం అతిగా సేవించి రాత్రి సమయంలో ఇంటికి వచ్చి మద్యం కొనుగోలుకు డబ్బులు ఇవ్వాలని గొడవచేస్తూ ఇంటిలోకి వెళ్ళి ఇంటిలో దీపం వెలిగించేందుకు తెచ్చిన డీజిల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకోవడంతో మంటలు వ్యాపించడంతో అరుపులు చేస్తూ బయటకు రావడంతో ఆరుబయట కూర్చున్న భార్య మాధవి వెంటనే మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు.ఈ విషయమై పాపన్న పేట పోలీసులకు మృతుడి భార్య మాధవి పిర్యాదు చేయడంతో పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కాగా భార్య మాధవితో పాటు మృతుడికి ఇరువు కుమారు ఉన్నారు.

# ముత్యం ప్రవీణ్ కుమార్ గు ప్తా కుటుంబాన్ని పరామర్శించిన సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం ఏప్రిల్ 18 (సిరి న్యూస్)**

15 రోజుల జిల్లాక్రితం సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు సునీత లక్ష్మారెడ్డి అత్యంత సన్నిహితుడు ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్తా అనారోగ్యంతో మృతి చెందడంతో దశదినకర్మ సందర్భంగా ఆయన కుటుంబాన్ని నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి శనివారం నాడు కుటుంబ సభ్యులను ఓదార్చారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ పరంగా వ్యక్తిగతంగా ప్రవీణ్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ స్థానిక మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి రాజా గౌడ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి నరేందర్ రెడ్డి రవితేజ రెడ్డి సంతోష్ రెడ్డి నేరెళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదం – ఇద్దరికి తీవ్ర గాయాలు

**హత్నూర, ఏప్రిల్ 18(సిరి న్యూస్)**

నర్సాపూర్–సంగారెడ్డి ప్రధాన రహదారిపై దౌల్తాబాద్ సమీపంలో ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామానికి చెందిన మన్నె సత్యనారాయణ (46), హత్నూర మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన భుమేష్ (25) తమ తమ ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న వాహనాలు ఒకదానితో ఒకటి ఢీకొనడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగా, అయితే అత్యవసర సమయంలో ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో, ప్రైవేట్ వాహనంలోనే వారిని సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు.



# ఉచిత ట్యూషన్ సెంటర్‌కు గ్రీన్ బోర్డు వితరణ

**వాంకిడి సిరి న్యూస్:** వాంకిడిలోని జెత్వాన్ బుద్ధ విహార్‌లో నడుస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్‌కు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు వినేష్ ఉప్రే ఒక గ్రీన్ బోర్డును వితరణగా అందజేశారు. గత ఆరు నెలలుగా సాగుతున్న ఈ ట్యూషన్ సెంటర్ నుండి ఇటీవల ఆరుగురు విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారు. విద్యార్థుల అవసరార్థం బోర్డు అందించిన వినేష్ ఉప్రేను నిర్వాహకులు దుర్గం సందీప్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ప్రతిరోజూ సాయంత్రం 6 నుండి 7:30 వరకు నవోదయ, గురుకుల, ఏకలవ్య ప్రవేశ పరీక్షల కోసం ఉచిత శిక్షణ ఇస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ల తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం





- కాయిల్స్ హిట్ చేస్తుండగా చెలరేగిన మంటలు
- భయాందోళనలో కార్మికులు

**అమీన్ పూర్ ఏప్రిల్ 18 సిరి న్యూస్**

సుల్తాన్పూర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని యాష్ ఫ్యాన్ల తయారీ కేంద్రంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. రోజులాగానే కాయిల్స్ హిట్ చేస్తుండగా ప్రమాదం సంభవించిందని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే ఫ్యాక్టరీలోని ఫైర్ అలారం మోగడంతో కార్మికులు తక్షణమే బయటకు పరుగులు పెట్టారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్ ఘటన స్థలానికి చేరుకొని గంట సేపు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి. ఊపిరి పీల్చుకున్న యాజమాన్యం భారీ ఎత్తున మంటలు ఎగిసిపడటంతో మొదట ఆందోళన చెందినప్పటికీ సిబ్బంది అంతా క్షేమంగా ఉండడంతో యాజమాన్యం మరియు తోటి కార్మికులు ఊపిరిపించుకున్నారని తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదం ఎలా సంభవించిందని దర్యాప్తు ప్రారంభించారు.

# క్షణి కావేషంలో వ్యక్తి ఉరి వేసుకుని మృతి

**హత్నూర, ఏప్రిల్ 18,(సిరి న్యూస్)**



కుటుంబ కలహాలతో క్షణి కావేషంలో వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందాడు. స్థానిక పోలీసులు శనివారం తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా, పటాన్చెరువు మండలం లక్డారం గ్రామానికి చెందిన బోనాల జోగేందర్ తండ్రి నారాయణ 38 తెల్లాపూర్ గ్రామం ఇందిరానగర్ లో నివాసం వృత్తి బి హెచ్ ఇ ఎల్ లో లేబర్ కాంట్రాక్టర్ గత 4 నెలలుగా పనిచేస్తున్నాడు.రోజు రాత్రి మద్యం త్రాగి ఎందుకు వస్తున్నావ్ అని భార్య బోనాల లావణ్య మందలించగా శుక్రవారం రాత్రి ఇంట్లో నుండి తన ద్విచక్ర వాహనంపై వెళ్ళి హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి పలుగుపోచమ్మ గుడి వద్ద రేకుల షెడ్ లో ఇనుప రాడ్ కు ఎర్రని చీరతో ఉరి వేసుకొని మృతి చెందాడు.తన భర్త మరణం పై ఎలాంటి అనుమానాలు లేవు అని,ఇంట్లో జరిగిన చిన్న గొడవ వల్ల క్షణికావేశంలో మృతి చెందాడు అని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# దివ్యాంగ విద్యార్థులకు అండగా భవిత కేంద్రాలు

**జిల్లా కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ సిరి న్యూస్:** సాధారణ విద్యార్థులతో సమానంగా దివ్యాంగ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ హరిత పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ వద్ద గల భవిత కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. లలితతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేసిన కలెక్టర్, దివ్యాంగుల సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, సరైన ప్రోత్సాహం అందిస్తే వారు చదువుతో పాటు క్రీడల్లోనూ అద్భుతాలు సృష్టించగలరని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన క్రీడల పోటీల్లో మన జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటడమే ఇందుకు నిదర్శనమని ఆమె కొనియాడారు. దివ్యాంగ విద్యార్థులకు నిరంతరం సేవలందిస్తున్న ఐ.ఈ.ఆర్.పి.ల కృషి అభినందనీయమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల విద్యాశాఖ అధికారి సుభాష్, విలీన విద్యా కోఆర్డినేటర్ శాంతికుమార్, ఐ.ఈ.ఆర్.పి.లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పిఎం అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**



**మంచిర్యాల(సిరి న్యూస్):** పిఎం అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య సూచించారు. శనివారం జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రొమ్మిపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఎంపీడీఓ, ఎంపీఓ, సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు. మురుగు కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పోషకాహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్తులతో మాట్లాడి వివిధ సంక్షేమ పథకాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మురుగు నీటి పారుదల వ్యవస్థపై కిష్టాపూర్ పంచాయతీ కార్యదర్శిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు కుందారం గ్రామాన్ని సందర్శించి ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

**సత్తుపల్లి(సిరి న్యూస్)**



: వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వేసవి సెలవులు ప్రారంభమైనందున పిల్లలు, పెద్దలు ఇద్దరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎండ తీవ్రత పెరగడంతో ఆరోగ్య సమస్యలతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. చెరువులు, బావులు, కాలువలు వంటి నీటి వనరుల వద్ద పిల్లలను ఈతకు వెళ్లనివ్వకూడదని స్పష్టం చేశారు. పెద్దల పర్యవేక్షణ లేకుండా నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, నిర్లక్ష్యంosy అనర్థాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, గుడ్డతో తలను కప్పుకోవాలని, రోజంతా తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవిలో తేలికపాటి ఆహారం తీసుకోవాలని, పుచ్చకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎండలో అలసట, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. పిల్లలు, పెద్దలు కలిసి ఈ జాగ్రత్తలు పాటిస్తే వేసవిలో ప్రమాదాలను నివారించి ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు.

# సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి





- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**మంచిర్యాల(సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల్లో మరమ్మత్తు పనులు చేపట్టడంతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ వంద శాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని 102 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, వంటగది, మరమ్మత్తు పనులు చేపడతామని తెలిపారు. విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించడంతో పాటు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. రైతు రిజిస్ట్రీ పూర్తికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, బీసీ సంక్షేమ శాఖ అధికారి భాగ్యవతి, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయం

**డీసీసీ ప్రధాన కార్యదర్శి కరుణాకర్**



**ఆదిలాబాద్(సిరి న్యూస్):** 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరుణాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయం అని పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు తెచ్చేందుకు ప్రయత్నించిన బీజేపీ కుట్రలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేసిందని అన్నారు. డీలిమిటేషన్ అమలు ద్వారా ఉత్తర భారతానికి ఎక్కువ సీట్లు పెంచుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రభుత్వం స్వార్థపూరిత ఎత్తుగడ వేసిందని తెలిపారు. ఈ బిల్లు వీగిపోవడంతో బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు అడ్డుకట్ట పడిందని చెప్పారు. 2023లో మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకొచ్చిన చట్టానికి కాంగ్రెస్ మద్దతు తెలిపిందని, అయితే 2029లో అమలు చేస్తామని చెబుతూ డీలిమిటేషన్ ద్వారా దొంగచాటుగా రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు ఫలించలేదన్నారు. న్యాయం గెలిచిందని, ప్రజల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన తర్వాతే చట్ట సవరణ చేయాలని కాంగ్రెస్ చేసిన డిమాండ్ సరైనదేనని తెలిపారు. దేశానికి తొలి మహిళ ప్రధాన మంత్రిని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు. తాము మహిళలకు వ్యతిరేకం కాదని, అన్ని రాష్ట్రాల ఏకాభిప్రాయంతో ప్రతి రాష్ట్రానికి న్యాయం జరిగేలా తమ పోరాటం కొనసాగుతుందని వివరించారు.

# దరఖాస్తుల గడువు పొడిగింపు

**మంచిర్యాల(సిరి న్యూస్):** 2025–26 సంవత్సరానికి గాను రెండు పాడి గేదెల పెంపకం పథకం కోసం అర్హత గల షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) యువత దరఖాస్తుల గడువును ఈనెల 23వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకొని అవసరమైన పత్రాలతో పాటు సంబంధిత మండల, మున్సిపల్ కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు.దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు. తెలంగాణ రాష్ట్రం జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం, మీ–సేవ ద్వారా జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం జత చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. పాడి పశువుల పథకం కోసం కనీసం 10 గుంటల భూమి ఉండాలని, పశుగ్రాసం పెంచేందుకు అనుకూలంగా ఉండాలని, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో జత చేయాలని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గిరిజన హక్కుల అమలులో ప్రభుత్వం విఫలం



**నేరడిగొండ(సిరి న్యూస్):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆదిలాబాద్ జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్ విమర్శించారు. గిరిజన, ఆదివాసులకు సంబంధించిన పీఓటీ, సాదా బైనామా పట్టాలను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆరోపించారు. గతంలో సర్వేలు పూర్తి చేసినప్పటికీ అర్హులైన వారికి పట్టాల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని మండిపడ్డారు. సర్వేలు పూర్తయిన తర్వాత కూడా పేదలు పట్టాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న పీఓటీ, సాదా బైనామా పట్టాలను పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో ఆదివాసీ, గిరిజనుల హక్కుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. గిరిజనుల న్యాయమైన హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**కౌటాల(సిరి న్యూస్):** నకిలీ విత్తనాలు, నాణ్యతలేని పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుటే వెంకటి హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఎరువులు, విత్తనాల దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి దుకాణదారుడు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. లైసెన్స్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ రైతులకు బిల్లులు ఇచ్చే విధంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ప్రేమలత, విస్తరణ అధికారులు అంజన్న, గణాశ్యం, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడికి సన్మానం



**ఆదిలాబాద్(సిరి న్యూస్):** ఇటీవల జరిగిన తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన సురేందర్ రెడ్డిని శనివారం ఆదిలాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోక గణేష్ రెడ్డి స్నేహితులతో కలిసి సురేందర్ రెడ్డిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎన్నికైన తర్వాత మొదటిసారిగా ఆదిలాబాద్‌కు వచ్చిన సందర్భంగా ఆయనను కలవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# సీఎం ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రెటరిని కలిసిన ఆడే గజేందర్



**బోథ్(సిరి న్యూస్):** సీఎం ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రిని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల్ చారి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బోథ్ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మంజూరుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వారి వెంట బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ దాస్, నాయకులు అచ్యుతానంద రెడ్డి, బద్దం పోతారెడ్డి, ఎండీ సద్దాం తదితరులు ఉన్నారు.

# రోజుకు 22 గంటలు నిద్రపోయే అరుదైన జంతువు ఇదే..!



ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజూ కనీసం 6 నుంచి 8 గంటలపాటు నిద్ర పోవాలని వైద్యులు చెబుతుంటారు. అలాగే ఎక్కువ నిద్రపోవడం వల్ల కూడా ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుందని చెబుతూ ఉంటారు.ఇది అందరికీ తెలిసిన విషయమే. అయితే ఓ జంతువు రోజుకు 24 గంటలు నిద్రపోతుందంటా. మనిషే కాదు.. భూమిపై ఏ జంతువు అన్ని గంటలు నిద్రపోలేదని అనుకుంటున్నారా? ఐతే ఈ జంతువు గురించి మీరు తెలుసుకోవల్సిందే.

కోలా..ఇది అడవి జంతువు. ఆస్ట్రేలియాలో మాత్రమే కనిపిస్తుంది. ముఖ్యంగా ఆస్ట్రేలియా తూర్పు ప్రాంతంలోని యూకలిప్టస్ అడవులే కోలా ఆవాసాలు. ఈ కోలా జంతువు రోజులో 22 గంటలు నిద్రపోతుందట. అంతేకాకుండా ఇది పూర్తిగా శాఖాహారి.యూకలిప్టస్ చెట్లపైనే ఉంటూ వాటి ఆకులను తిని జీవిస్తుందట. అంతేకాకుండా ఇది ఎలాంటి నీరు తాగకుండానే జీవించగలదని చెబుతున్నారు. అలాగే కోలాలను నో డ్రింక్ జంతువు అని పిలుస్తుంటారు.ఎందుకంటే ఇవి తమ జీవిత కాలంలో ఒక్కసారి కూడా నీళ్లు తాగవని చెబుతున్నారు.

మరి దీనికి దాహం కాదా..? అంటే అవుతుంది.అయితే యూకలిప్టస్ ఆకుల్లో ఉండే తేమ ద్వారానే ఇవి జీవిస్తుంటాయి.యూకలిప్టస్ ఆకులను ఆహారంగా తీసుకునే కోలాలు అందులోని తేమను సంగ్రహిస్తాయి. కోలాలు రోజులోని 24 గంటల్లో దాదాపు 22 గంటలు నిద్రపోతుంటాయి.అందుకే ఇది ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ గంటలు నిద్రించే జంతువుగా రికార్డులకెక్కింది. ఈ జంతువు 20 పౌండ్ల బరువు ఉంటాయంటా.అలాగే 20 ఏళ్లపాటు జీవిస్తాయంటా. మనుషులాగే ఇవి కూడా క్షీరదాలు. పిల్లలను కని పాలిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

కోలాలు కూడా గొర్రెల మాదిరిగా పొట్టిగా ఉంటాయి.శరీరంపై దట్టమైన ఉన్నితో ఉంటాయి. దీంతో ఆ ఉన్ని కోసం మానవులు వీటిని వేటాడుతున్నారు.దీంతో వీటి సంఖ్య అంతరిస్తూ వస్తోంది. అలా యూకలిప్టస్ చెట్లను నరికేసి సాగు భూములుగా మారుస్తుండటం కూడా వీటి ఉనికికి ఇబ్బందిగా మారింది.ఎందుకంటే ముందే చెప్పినట్టు కోలాలు పూర్తిగా యూకలిప్టస్ చెట్లపైనే ఆధారపడి జీవిస్తాయి. కుక్కల దాడికి కూడా ఇవి గురవుతున్నాయి.కోలాలను ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అంతరించిపోయే జంతువుల జాబితాలో చేర్చింది.







# చరిత్రలో వింత గ్రామం ఇదే..!

అనంత విశ్వంలో అనేక మిస్టరీలు ఉన్నాయి. భూమిపై కూడా కొన్ని ఇప్పటికీ అంతుచిక్కని విషయాలు ఉన్నాయి. ఇదే తరహాలో ఒక్కసారి కూడా వర్షం పడని గ్రామాలు, ప్రదేశాలు ఉన్నాయంటే మీరు నమ్ముతారా? ..ఇది నిజం ఇప్పటి వరకు వర్షం అంటే తెలియని గ్రామం ఉంది అదెక్కడో తెలుసుకుందాం.

వర్షం మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏది ఎక్కువైనా, ఏది తక్కువైనా కష్టమే. కానీ ఈ ఊర్లో మాత్రం ఇప్పటివరకు అసలు వర్షం ఊసే లేదు. ప్రపంచంలో వర్షం పడని ప్రాంతం ఇదే. ఆ గ్రామం పేరు 'అల్‌హుతైబ్'. ఇది యెమెన్ రాజధాని సనాకు పశ్చిమాన ఉంది. భూ ఉపరితలానికి 3200 మీటర్ల ఎత్తులో ఎర్రటి రాతి కొండపై ఉంది.ఇక్కడ ఉదయం సూర్యుడు ఉదయించగానే వాతావరణం వేడుక్కిపోతుంది. సాయంత్రం కాగానే విపరీతమైన చలి కమ్మేస్తుంది.

ఈ ఊర్లో అసలు ఎప్పుడూ వర్షం పడకపోవడానికి కారణం.. గ్రామం మేఘాలు పేరుకుపోని ఎత్తులో ఉండడమే. కానీ ఈ గ్రామం మాత్రం భూమికి మూడు కిలోమీటర్ల ఎత్తులో ఉందట. అందుకే ఈ ఉర్లో వర్షం కురవదు. దీనిని ప్రపంచంలోనే 'డ్రై సిటీగా' దీనికి పేరుందట. ఇక్కడి ప్రజలకు నీటి సమస్యల రాకుండా మొబైల్ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తారట.మేఘాల కంటే ఎత్తులో ఉండటంతో ఈ వింతైన గ్రామం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. కొండ కింది భాగంలో చిన్న చిన్న జలపాతాలు కూడా ఎంతో ఆకట్టుకుంటాయి



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
ఆదివారం
19-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 118
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన కౌన్సిలర్ చరిత

### చౌదరి సుప్రభాత రావు

రామాయంపేట, (సిరి న్యూస్) సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును రామాయంపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు చౌదరి సుప్రభాత రావు, ఆయన కుమార్తె, 5వ వార్డు కౌన్సిలర్ చౌదరి చరితలు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



2




# భూములు గుంజుకుని నట్టేట ముంచారు!

### నిరుద్యోగుల ఆశలపై 'ఎపిటోరియా' నీళ్లు!

- కంపెనీ పెట్టినప్పుడు శాశ్వత ఉద్యోగ హామీలు
- ఇప్పుడేమో పర్మినెంట్ చేయకుండా మోసం
- బోరపట్ల గ్రామంలో కార్పొరేట్ కంపెనీ దందాపై యువత ఆగ్రహం
- రెండేళ్లుగా పన్నులు ఎగ్గొట్టిన అరబిందో..
- ప్రశ్నిస్తే గ్రామస్తులపైనే వితండవాదం
- గతంలో 37 ఎకరాల భూమి స్వాహా..
- పర్మినెంట్ అడిగితే ఇంకా భూమి కావాలంటున్న యాజమాన్యం
- ఉద్యోగాలు పర్మినెంట్ చేయమంటే చేయరా? రగిలిపోతున్న యువత
- వివాదాస్పద 'సీక్రెట్' బ్లాక్.. యువకులతో వెట్టిచాకిరీ

వివరాలు 4లో




వెలికితీస్తున్న కొద్దీ అరబిందో ఎపిటోరియా తెరేనియం ఫార్మా కంపెనీ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల గ్రామంలో కార్పొరేట్ శక్తులు బరితెగిస్తున్నాయి. స్థానిక యువతకు ఉద్యోగాల పేరిట గాలం వేసి, తీరా అవసరం తీరాక చేతులు దులుపుకుంటున్న 'తెరేనియం ఫార్మా' కంపెనీ తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూములు కోల్పోయి, ఉద్యోగాలు పర్మినెంట్ కోసం ఎదురుచూస్తున్న సామాన్యులను అడ్డం పెట్టుకుని ఈ కంపెనీ అక్రమాల పుట్టగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)




## ప్రభుత్వం కేటాయించిన భూమిలోనే పరిశ్రమ

- అదనపు భూమి కేటాయింపు జరగలేదు
- ఆరోపణలు అన్నీ నిరాధారం
- తహసీల్దార్ ఫర్హీన్ షేక్



2



## ఎడ్యుకేషన్ హబ్‌గా అందోల్ అభివృద్ధి!

- వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ
- రూ. 27.76 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- పాలిటెక్నిక్‌లో రూ. 43 లక్షలతో మెకానికల్ వర్క్‌షాప్ ప్రారంభం

3

జోగిపేట, (సిరిన్యూస్) విద్య సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం అందోల్ నియోజకవర్గంలో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో భాగంగా విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల పెంపుపై ఆయన దృష్టి సారించారు.

## చైర్ పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మీలాఖత్

- కాంగ్రెస్ చైర్ పర్సన్ కావడానికి ఓ బీజేపీ నేతకు రూ 2కోట్లు ముట్టాయి
- కో అప్షన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలి
- క్రాస్ ఓటింగ్ చేసైనా బిఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలి
- బీఆర్ఎస్ జిల్లా నేత కొండన్ సురేందర్ గౌడ్

2



# చైర్ పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మీలాఖత్

- కాంగ్రెస్ చెర్ పర్సన్ కావడానికి ఓ బీజేపీ నేతకు రూ 2కోట్లు ముట్టాయి
- కో అప్షన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలి
- క్రాస్ ఓటింగ్ చేసైనా బిఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలి
- బీఆర్ఎస్ జిల్లా నేత కొండన్ సురేందర్ గౌడ్



**మెదక్ ప్రతినిధి, ఏప్రిల్18(సిరి న్యూస్)** ఇటీవల జరిగిన మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొండన్ సురేందర్ గౌడ్ ఆరోపించారు. మున్సిపల్ కో అప్షన్ ఎన్నికల సందర్భంగా శనివారం బిఆర్ఎస్ అభ్యర్థి గా సయ్యద్ మున్నా అనే వ్యక్తిని నామినేషన్ దాఖలు చేయించారు. అనంతరం సురేందర్ గౌడ్ మున్సిపాలిటి వద్ద విలేక ర్లతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విదంగా మున్సిపాలిటీ లో అరాచక పాలన జరుగుతోందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ లేదని, రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా బీజేపీ మద్దతు ఇవ్వడానికి ఆ పార్టీ బడా లీడర్ కు రూ 2కోట్లు ఇచ్చారనే ఆరోపణలు వస్తున్నా యన్నారు. దేశంలో ఎక్కడ లేనివిదంగా కాంగ్రెస్, బీజేపీ మీలాఖత్ కావడం చూడలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ నేతలకు సైతం కో అప్షన్ ఎన్నికల్లో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో షో పుటప్ లీడర్లకు అవకాశాలు వస్తుండటంతో సీనియర్లు లోలోపల నలిగిపోతున్నారని ఆరోపించారు.కో అప్షన్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేసైన బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సయ్యద్ మున్నా ను గెలిపించాలని అయన విజ్ఞప్తి చేశారు. మెదక్ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థుల కష్టాలు వర్ణతీతమని, సమస్యలపై విద్యార్థులే రోడ్డెకే పరిస్థితి దాపరించడం దుర్మార్గమన్నారు. విద్యార్థుల కష్టాలపై ఎమ్మెల్యే స్పదించక పోవడం దారుణమన్నారు. నర్సింగ్ విద్యార్థుల కష్టాలపై త్వరలో మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సి)ని కలుస్తామన్నారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటామన్నారు. అయన వెంట బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ ఫాజిల్, కో అప్షన్ అభ్యర్థి సయ్యద్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డ్స్‌లో డా. పుట్టురాజుకు బెస్ట్ ఆర్థో డాక్టర్ అవార్డు

**రామచంద్రపురం, ఏప్రిల్ 18, (సిరి న్యూస్)** గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా బీహెచ్ఈఎల్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు డా. పుట్టురాజుకు "బెస్ట్ ఆర్థో డాక్టర్" అవార్డు ప్రదానం చేశారు. నగరంలోని ది పార్క్ హైదరాబాద్ లో శనివారం నిర్వహించిన ఈ అవార్డు కార్యక్రమంలో ప్రముఖ నటి జయ ప్రద చేతుల మీదుగా డా. పుట్టురాజు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డా. పుట్టురాజు మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య రంగానికి చెందిన ప్రముఖులు, నగరంలోని పలువురు గౌరవ అతిథులు, వైద్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం కేటాయించిన భూమిలోనే పరిశ్రమ

- అదనపు భూమి కేటాయింపు జరగలేదు
- ఆరోపణలు అన్నీ నిరాధారం
- తహసీల్దార్ ఫర్వీన్ షేక్

**హత్నూర, ఏప్రిల్ 19 (సిరి న్యూస్):** ప్రభుత్వం టీజీఐ ఐసీ ద్వారా కేటాయించిన భూమిలోనే అరబిందో ఎపి టోరియా పరిశ్రమ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఫరీన్ షేక్ తెలిపారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని 379 సర్వే నెంబర్‌లో కేటాయించిన భూమిలోనే పరిశ్రమ ప్రహరీ నిర్మాణం సహా పనులు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. ప్రాథమిక పరిశీలనలో పరిశ్రమ నిర్మాణం పూర్తయినట్లు గుర్తించామని, ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు కేటాయించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు రెండవ ఎకరంపై చర్చ జరిగినప్పటికీ, అధికారికంగా అదనపు భూమి కేటాయింపు జరగలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండెకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొందరు నాయకులు వాస్తవాలను తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో వచ్చిన అన్ని ఆరోపణలు నిరాధారమని అధికారులు స్పష్టం చేశారు.





## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన కౌన్సిలర్ చరిత

### చౌదరి సుప్రభాత రావు

**రామాయంపేట, ఏప్రిల్ 18 (సిరి న్యూస్)** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును రామాయంపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు చౌదరి సుప్రభాత రావు, ఆయన కుమార్తె, 5వ వార్డు కౌన్సిలర్ చౌదరి చరితలు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసిన వారిలో యువ నాయకుడు పృథ్వీ రావు కూడా ఉన్నారు.

### రామయంపేట పట్టణ ప్రగతిపై ప్రత్యేక చర్చ

ఈ భేటీలో మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, రామాయంపేట పట్టణ ప్రగతిపై ప్రధానంగా చర్చించినట్లు చౌదరి సుప్రభాత రావు తెలిపారు. పట్టణంలోని తాజా రాజకీయ పరిస్థితులు, వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను హరీష్ రావు అడిగి తెలుసుకొన్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ ముందుండాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా హరీష్ రావు సూచించినట్లు తెలిపారు. రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారన్నారు.



# ఎడ్యుకేషన్ హబ్‌గా అందోల్ అభివృద్ధి!

- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- రూ. 27.76 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- పాలిటెక్నిక్‌లో రూ. 43 లక్షలతో మెకానికల్ వర్క్‌షాప్ ప్రారంభం



**జోగిపేట, ఏప్రిల్ 18 (సిరిన్యూస్)** విద్య సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం అందోల్ నియోజకవర్గంలో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో భాగంగా విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల పెంపుపై ఆయన దృష్టి సారించారు. శివంపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూ హాలాండ్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ. 43 లక్షలతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతోనే జీవితాల్లో వెలుగులు నిండుతాయని, అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే పాలిటెక్నిక్, జేఎన్టీయూ ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, వ్యవసాయ, మహిళా కళాశాలలతో పాటు మోడల్, రెసిడెన్షియల్, కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బాలికల భద్రత, వసతుల విషయంలో రాజీ లేదని స్పష్టం చేశారు. సిఎస్ఆర్ నిధులు రూ. 10 కోట్ల తో నియోజకవర్గంలోని విద్యాసంస్థలలో మౌలిక వసతుల మెరుగుదల పనులు చేపడుతున్నట్లు వివరించారు.

### *రూ. 27.76 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..*

మంత్రి తన పర్యటనలో భాగంగా రూ. 27.76 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అందోల్‌లో రూ. 1.80 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించగా, చెరువు కట్ట వద్ద రూ. 5 కోట్లతో నిర్మించనున్న పర్యాటక రెస్టారెంట్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 20 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయం పనులను ప్రారంభించారు. రూ. 53 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం మొదటి అంతస్తును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయని సూచించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్, న్యూ లాండ్ ఫౌండేషన్ ప్రతినిధి డి వి రెడ్డి, సర్పంచ్ సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### *సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య*

**సంగారెడ్డి, ఏప్రిల్ 18 (సిరిన్యూస్) :** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుండి 26 వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వారోత్సవాల అమలు పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సిఎస్ కు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండలాల ప్రత్యేక అధికారులు , సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వారోత్సవ కార్యక్రమాల విజయవంటానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా చూడాలని సూచించారు. పేరెంట్స్ మీటింగ్‌లను నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం, విద్యా అవకాశాలపై తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# భారతదేశంలో నిశ్శబ్దంగా విస్తరిస్తున్న లివర్ వ్యాధులు

- ప్రతి ముగ్గురిలో ఒకరికి ప్రమాదం
- వరల్డ్ లివర్ డే సందర్భంగా నిపుణుల హెచ్చరిక


**రామచంద్రపురం, ఏప్రిల్ 18 (సిరి న్యూస్):** వరల్డ్ లివర్ డే (ఏప్రిల్ 19) సందర్భంగా దేశంలో వేగంగా పెరుగుతున్న లివర్ వ్యాధులపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్‌కు చెందిన కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ & హెపటాలజిస్ట్ డా. సబ్బు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ, ప్రస్తుతం భారతదేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ సమస్య ఉండే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా యువతలో ఈ సమస్య పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆయన వివరించిన ప్రకారం, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (NAFLD) ప్రస్తుతం అత్యంత సాధారణ లివర్ వ్యాధిగా మారింది. అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, ఊబకాయం, మధుమేహం, మద్యం సేవించడం వంటి కారణాలు ప్రధానంగా ఈ సమస్యకు దారితీస్తున్నాయి. అధిక ప్రమాద గుంపుల్లో ఈ వ్యాధి ప్రబలత 50 శాతం వరకు నమోదవుతోందని తెలిపారు. లివర్ వ్యాధులు ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించవని, చాలా సందర్భాల్లో వ్యాధి తీవ్రమైన దశకు చేరుకున్న తర్వాత మాత్రమే గుర్తించబడుతుందని పేర్కొన్నారు. నిర్లక్ష్యం చేస్తే ఇది సిరోసిస్, లివర్ ఫెయిల్యూర్ లేదా లివర్ క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా, 70 శాతం కంటే ఎక్కువ లివర్ వ్యాధులను నివారించడం సాధ్యమేనని ఆయన తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం, బరువు నియంత్రణలో ఉంచుకోవడం, మద్యం పూర్తిగా నివారించడం, అవసరం లేని మందులు వాడకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు, లివర్ ఫంక్షన్ టెస్టులు చేయించుకోవడం అవసరమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రాణాలను రక్షించే మార్గంగా నిలుస్తుందని, అయితే నివారణే ఉత్తమ చికిత్స అని డా. సబ్బు సూర్య ప్రకాష్ పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ లివర్ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని మెడికవర్ హాస్పిటల్స్ విజ్ఞప్తి చేసింది.





# భూములు గుంజుకుని నట్టేట ముంచారు!


## నిరుద్యోగుల ఆశలపై 'ఎపిటోరియా' నీళ్లు!




(అరబిందో ఎపిటోరియా ఆగడాలపై రేపటి సంచికలో మరో కథనం)


- కంపెనీ పెట్టినప్పుడు శాశ్వత ఉద్యోగ హామీలు
- ఇప్పుడేమో పర్మినెంట్ చేయకుండా మోసం
- బోరపట్ల గ్రామంలో కార్పొరేట్ కంపెనీ దందాపై యువత ఆగ్రహం
- రెండేళ్లుగా పన్నులు ఎగ్గొట్టిన అరబిందో..
- ప్రశ్నిస్తే గ్రామస్తులపైనే వితండవాదం
- గతంలో 37 ఎకరాల భూమి స్వాహా..
- పర్మినెంట్ అడిగితే ఇంకా భూమి కావాలంటున్న యాజమాన్యం
- ఉద్యోగాలు పర్మినెంట్ చేయమంటే చేయరా? రగిలిపోతున్న యువత
- వివాదాస్పద 'సీక్రెట్' బ్లాక్.. యువకులతో వెట్టిచాకిరీ

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్): వెలికితీస్తున్న కొద్దీ అరబిందో ఎపిటోరియా తెరేనియం ఫార్మా కంపెనీ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల గ్రామంలో కార్పొరేట్ శక్తులు బరితెగిస్తున్నాయి. స్థానిక యువతకు ఉద్యోగాల పేరిట గాలం వేసి, తీరా అవసరం తీరాక చేతులు దులుపుకుంటున్న 'తెరేనియం ఫార్మా' కంపెనీ తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూములు కోల్పోయి, ఉద్యోగాలు పర్మినెంట్ కోసం ఎదురుచూస్తున్న సామాన్యులను అడ్డం పెట్టుకుని ఈ కంపెనీ అక్రమాల పుట్టగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.









### ఉద్యోగాల పేరిట పచ్చి మోసం..

కంపెనీ ఏర్పాటు చేసే సమయంలో గ్రామానికి చెందిన వందలాది మంది యువతకు, గ్రామస్తులకు శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని ఎపిటోరియా యాజమాన్యం ప్రగల్భాలు పలికింది. వారి మాటలు నమ్మి ఎంతోమంది యువకులు తమ భవిష్యత్తును ఈ కంపెనీకి అంకితం చేశారు. అయితే, ఆరంభంలో కొంతమందికి తాత్కాలిక ప్రాతిపదికన పనులు కల్పించిన యాజమాన్యం, ఇప్పుడు వారిని పర్మినెంట్ చేసే ఊసే ఎత్తడం లేదు. సుమారు 100 మంది యువతను ఉద్యోగాల పేరుతో నమ్మించి మోసం చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### భూములిచ్చినా దక్కని ఫలితం...

బోరపట్ల గ్రామం నుంచి కంపెనీ కోసం దాదాపు 37 ఎకరాల అసైన్డ్ భూమిని సేకరించారు. తమ భూమిని నమ్ముకుని ఉన్న రైతులు, తమ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని ఆశించి భూములిచ్చారు. కానీ ఇంతవరకు కనీసం 20 మంది స్థానికులకు కూడా సరైన పర్మినెంట్ ఉద్యోగం దక్కకపోవడం గమనార్హం. ఒకపక్క ఉన్న భూమిని లాగేసుకుని, మరోపక్క ఇంకా భూమి ఇస్తేనే మరిన్ని ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామంటూ కొత్త డిమాండ్లు తెరపైకి తెస్తున్నారు.

### పన్నులు ఎగ్గొడుతూ.. కుంటి సాకులు చెబుతూ..

గ్రామస్తులు తమ ఉపాధి పర్మినెంట్ గురించి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే, 'మేము మీ గ్రామానికి పన్నులు కడుతున్నాం' అంటూ కంపెనీ ప్రతినిధులు దబాయిస్తున్నారు. కానీ వాస్తవ పరిస్థితి చూస్తే, గత రెండేళ్లుగా ఎలాంటి పన్నులు చెల్లించకుండానే కంపెనీ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గ్రామస్థులు మండిపడుతున్నారు. అంతేకాకుండా, 'స్థానికులకు శాశ్వత ఉద్యోగాలు ఇస్తే వారు సరిగ్గా పనిచేయరు' అంటూ యువత నైపుణ్యాన్ని కించపరుస్తూ కుంటి సాకులు చెబుతున్నారు. వారం పొడవునా సెలవులు లేకుండా పనిచేయాలనే కఠినమైన షరతులు విధిస్తుండటంతో స్థానిక యువత తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు.




### పోరాటాలు చేసినా స్పందన కరువు...

తమకు న్యాయం చేయాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని స్థానిక యువత, గ్రామస్థులు కలిసి పలుమార్లు కంపెనీ గేటు ఎదుట ధర్నాలు, నిరసనలు చేపట్టారు. అయినా సరే, ఎపిటోరియా యాజమాన్యంలో చలనం రాకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బోరపట్ల గ్రామంలో జరుగుతున్న ఈ అక్రమాలపై విచారణ జరిపి, స్థానిక యువతకు న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

### వివాదాస్పద 'సీక్రెట్' బ్లాక్.. యువతతో వెట్టిచాకిరీ..

కంపెనీ ప్రాంగణంలో నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రత్యేక బ్లాక్‌ను నిర్మించినట్లు సమాచారం. ఈ బ్లాక్‌కు ఎలాంటి అనుమతులు లేవు. కేవలం ఇంటర్మీడియట్ చదివిన యువకులను మాత్రమే ఈ బ్లాక్‌లోకి తీసుకుని, వారి నుంచి విపరీతమైన పనిని చేయించుకుంటున్నారని తెలుస్తోంది. అధికారుల తనిఖీలు జరుగుతాయన్న భయంతో, ఆ బ్లాక్‌ను ఎప్పుడైనా కూల్చేందుకు వీలుగా తాత్కాలికంగా నిర్మించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ బ్లాక్‌లోకి వెళ్లేందుకు పరిమిత సంఖ్యలో వ్యక్తులకు తప్ప ఇతరులకు ప్రవేశం లేదు. అక్కడ యువకులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారనే వార్తలు బయటకు పొక్కుతుండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.